క్లుప్తంగా

ప్రజాప్రతినిధులు, అధికారులకు సన్మానం



సన్మానిస్తున్న ఎమ్మెల్యే రవిశంకర్

మల్యాల: మండలంలోని 13 గ్రామ పంచాయతీల ప్రజాప్రతినిధులు, కార్యదర్శులను చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ సన్మానించారు. కాగా శుక్రవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జాతీయ పంచాయతీ అవార్డుల కోసం ఎంపిక చేసిన గ్రామ పంచాయతీల సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులను ఎమ్మెల్యే రవిశంకర్ సన్మానించారు.

ఎల్‌వోసీ అందజేత



ఎల్‌వోసీ అందజేస్తున్న బాపురెడ్డి

కథలాపూర్: మండల కేంద్రానికి చెందిన వాసాల రాజం అనే వ్యక్తికి రూ.1.50 లక్షల ఎల్‌వోసీని మార్క్‌ఫెడ్ మాజీ చైర్మన్ లోక బాపురెడ్డి శుక్రవారం అందించారు. రాజం అనారోగ్యానికి గురికావడంతో వైద్యఖర్చుల నిమిత్తం రూ.1.50 లక్షలు ఎల్‌వోసీ అందించినట్లు ఆయన పేర్కొన్నారు. ఎంపీపీ జవ్వాజి రేవతి, జెడ్పీటీసీ నాగం భూమయ్య, ఎంపీటీసీ కొండ ఆంజనేయులు, నాగేశ్వర్‌రావు, ఎం.డీ రఫీక్, తీట్ల శంకర్, బద్దం మహేందర్‌రెడ్డి, చెక్కపెల్లి రాజుకుమార్, కల్లెడ శంకర్, రాయికంటి శేఖర్ పాల్గొన్నారు.

హనుమాన్ విగ్రహ ప్రతిష్ఠాపన



ప్రతిష్ఠాపనలో బీఆర్ఎస్ నాయకులు

కథలాపూర్: మండలంలోని తాండ్య్రాల గ్రామంలో ఏర్పాటు చేసిన హనుమాన్ విగ్రహాన్ని శుక్రవారం ప్రత్యేక పూజలు చేసి ప్రతిష్ఠించారు. గ్రామానికి చెందిన గడ్డం గంగారెడ్డి రూ.10లక్షలు అందజేసి భారీ హనుమాన్ విగ్రహాన్ని ఏర్పాటు చేయించారని గ్రామస్తులు పేర్కొన్నారు. ప్రజాప్రతినిధులు, నాయకులు, గ్రామస్తులు ప్రత్యేక పూజలు చేశారు. ఉత్సవాల్లో పాల్గొన్న భక్తులకు అనంతరం అన్నదానం చేశారు. బీఆర్ఎస్ నియోజకవర్గ నేత గోలి మోహన్, సర్పంచ్ గడీల గంగప్రసాద్, వైస్ ఎంపీపీ కిరణ్‌రావు, వీడీసీ చైర్మన్ అల్లూరి జనార్దన్‌రెడ్డి, వార్డుసభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

కార్మికులకు వేతనాలు చెల్లించాలి



వినతిపత్రం ఇస్తున్న బీజేపీ నాయకులు

పెగడపల్లి: పంచాయతీ కార్మికుల వేతనాల చెల్లింపులో జరుగుతున్న జాప్యాన్ని నిరసిస్తూ పెగడపల్లి మండల పరిషత్ కార్యాలయం ఎదుట శుక్రవారం బీజేపీ నాయకులు ఆందోళన నిర్వహించారు. ప్రభుత్వం జీపీ కార్మికులకు క్రమం తప్పకుండా వేతనాలు చెల్లించాలని కోరారు. ఎంపీవో మహేందర్‌కు వినతిపత్రం అందించారు. బీజేపీ మండల అధ్యక్షుడు కొమురెల్లి, బీజేపీ మహిళా మోర్చా కార్యవర్గ సభ్యురాలు అనసూర్య, నాయకులు నరేందర్, మల్లేశం, బాబు, అంజి, గంగాధర్, తిరుమల్‌రెడ్డి, శ్రీనివాస్, లతీశ్ పాల్గొన్నారు.

టీ టీడీపీకి పూర్వవైభవం తీసుకురావాలి

మల్లాపూర్: టీ టీడీపీకి పూర్వవైభవం తీసుకురావాలని పార్టీ నియోజకవర్గ అబ్జర్వర్ మానుక ప్రవీణ్‌కుమార్ అన్నారు. ఈ మేరకు శుక్రవారం మండల కేంద్రంలో నిర్వహించిన ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. 29న హైదరాబాద్‌లో నిర్వహించనున్న టీడీపీ 42 ఆవిర్భావ సభను విజయవంతం చేయాలని కోరారు. టీడీపీ మండల అధ్యక్షుడు ఎండీ.సాదుల్లా, సీనియర్ నాయకులు నిమ్మల రాములు, అశోక్, సాయిలు, రమణయ్య, మాధవ్‌రెడ్డి, మారుతి, మహదేవ్, రఫీ, ఉద్దీన్, రాజు, గణేశ్, నజీర్, సత్యనారాయణ, రాజిరెడ్డి, గఫూర్, బర్రన్న, రమేశ్ పాల్గొన్నారు.

పోస్టర్ ఆవిష్కరణ

రాయికల్: పట్టణంలోని 11వ వార్డులో సోమవారం నుంచి ప్రారంభమయ్యే కంటి వెలుగుకు సంబంధించిన పోస్టర్‌ను శుక్రవారం కౌన్సిలర్ మ్యాకల అనురాధ పంపిణీ చేశారు. అంగన్‌వాడీ కార్యకర్త వనిత, ఏఎన్ఎం భాగ్యలక్ష్మి, ఆశా కార్యకర్త వసంత, జ్యోత్స్న, నాయకులు మ్యాకల రమేశ్, భూమయ్య తదితరులు పాల్గొన్నారు.

భయం భయంగా బడికి..





ఒడ్డెరకాలనీ ప్రాథమిక పాఠశాలను ఆనుకుని వెళుతున్న ఎస్సారెస్పీ కాలువ

- ఒడ్డెరకాలనీ ప్రైమరీ స్కూల్ పక్కనే ఎస్సారెస్పీ కాలువ
- కనీసం ప్రహరీ నిర్మించని వైనం
- ఆందోళనలో విద్యార్థుల తల్లిదండ్రులు
- పట్టించుకోని అధికారులు

సారంగాపూర్: మండలంలోని ఒడ్డెరకాలనీ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు రక్షణ కరువైంది. ప్రాథమిక పాఠశాలకు రెండు భవనాలున్నా.. గతంలో పూర్తిగా శ్రీరాంసాగర్ కాలువ వెంట నిర్మించడంతో విద్యార్థులు ఇంటికి క్షేమంగా తిరిగి వచ్చే వరకు తల్లిదండ్రులు నిరీక్షించాల్సిన పరిస్థితి ఏర్పడింది. రాష్ట్ర ప్రభుత్వం పాఠశాలల్లో మౌలిక వసతులు, ఇతర అవసరాలను తీర్చడానికి మన ఊరు–మన బడి కార్యక్రమం ప్రారంభించింది. అధికారులు ఈ పాఠశాలను మొదటి విడతలో చేర్చితే ఇప్పటి వరకు పనులు పూర్తి అవుతుండేవి.

పాఠశాలను ఆనుకుని ఎస్సారెస్పీ కాలువ..

పాఠశాల గతంలో పూర్తిగా పంటపొలాల్లో నిర్మించారు. పాఠశాలలో ఇద్దరు ఉపాధ్యాయులు, 1 నుంచి 5వ తరగతి చదివే 50 మందికి పైగా విద్యార్థులు చదువుతున్నారు. పాఠశాలను ఆనుకుని శ్రీరాంసాగర్ ప్రాజెక్టు డి–53, 11ఆర్ కాలువ వెళ్తుంది. కాలువ నుంచి దాదాపు 25 నుంచి 30 క్యూసెక్కుల వరకు సాగునీరు ప్రవహిస్తుంటుంది. 15ఏళ్ల క్రితం ఇద్దరు చిన్నారులు ఈ కాలువలో పడి చనిపోయినట్లు గ్రామస్తులు పేర్కొంటున్నారు. ప్రహరీ నిర్మించాలని అధికారులకు ఎన్నిసార్లు విజ్ఞప్తి చేసినా ఎవరూ పట్టించుకోవడం లేదని విద్యార్థుల తల్లిదండ్రులు వాపోతున్నారు.

మన ఊరు–మన బడి పనుల్లో ప్రాధాన్యం కరువు..

రాష్ట్ర ప్రభుత్వం పాఠశాలల్లో మౌలిక వసతుల కోసం ప్రతి పాఠశాలను అభివృద్ధి చేయాలన్న సంకల్పంతో మన ఊరు–మన బడి కార్యక్రమం ప్రారంభించింది. అధికారులు మొదటి విడత మన ఊరు–మన బడి కార్యక్రమంలో ఒడ్డెర కాలనీ పాఠశాలను చేర్చలేదు. దీంతో పాఠశాలకు వచ్చే విద్యార్థులను క్షేమంగా ఇంటికి చేర్చాలన్న ఉపాధ్యాయులు విద్యార్థులను ఎప్పుడూ అంటిపెట్టుకుని బోధన చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది.

ప్రత్యేక నిధులు కేటాయించాలి



పాఠశాల పరిస్థితిని అధికారులు పరిశీలించినా మన ఊరు మన బడిలో చేర్చలేదు. ప్రహరీ నిర్మాణం లేకపోవడం, గతంలో ఇద్దరు విద్యార్థులు కాలువలో పడి చనిపోయిన సంఘటనతో అయినా అధికారులు స్పందించాలి. ప్రహరీ నిర్మించాలి.

– పల్లపు వెంకటేశ్, సర్పంచ్, ఒడ్డెరకాలనీ

ప్రహరీ నిర్మిస్తాం



రెండో విడత మన ఊరు మన బడి కార్యక్రమంలో పాఠశాలకు ప్రహరీ నిర్మాణం చేపడతాం. అప్పటి వరకు తాత్కాలికంగా విద్యార్థులు అటువైపు వెళ్లకుండా కంచెను ఏర్పాటు చేస్తాం.

– వాసం భీమయ్య, ఎంఈవో, సారంగాపూర్

సంక్షేమ ఫలాలు అందరికీ అందుతున్నాయి



సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే

సారంగాపూర్: రాష్ట్రంలోని ప్రతీ కుటుంబానికి ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ ఫలాలు అందుతున్నాయని ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్ అన్నారు. ఈ మేరకు శుక్రవారం ఆయన మీరు నేను కార్యక్రమంలో భాగంగా బీర్‌పూర్ మండలం తుంగూర్ గ్రామంలో విస్తృతంగా పర్యటించారు. తుంగూర్ గ్రామంలో గురువారం రాత్రి పల్లెనిద్రలో గ్రామంలో బసచేసి శుక్రవారం ఉదయం 6గంటల నుంచే గ్రామంలో పర్యటించారు. సమస్యలపై జిల్లా అధికారులతో మాట్లాడి వెంటనే పరిష్కరించాలని వారిని ఆదేశించారు. రాష్ట్ర పభుత్వం ప్రవేశపెట్టిన పలు పథకాలను వివరించారు. ఆయన వెంట కేడీసీసీ ఉమ్మడి జిల్లా డైరెక్టర్ ముప్పాల రాంచందర్‌రావు, తహసీల్దార్ శ్రీలత, వివిధ శాఖల అధికారులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, టీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

ఘనంగా శ్రీసీతారాముల విగ్రహ ప్రతిష్ఠాపన



ఎమ్మెల్యేకు పూర్ణకుంభ స్వాగతం

కోరుట్లరూరల్: మండలంలోని వెంకటాపూర్ గ్రామ శివారులో నూతనంగా నిర్మించిన శ్రీసీతారాముల ఆలయంలో శుక్రవారం విగ్రహాల ప్రతిష్ఠాపన ఉత్సవాలు ఘనంగా జరిగాయి. ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు ఉత్సవాల్లో పాల్గొన్నారు. ఎంపీపీ తోట నారాయణ, జెడ్పీటీసీ దారిశెట్టి లావణ్య, రైతుబంధు జిల్లా అధ్యక్షుడు చీటి వెంకట్రావు, సర్పంచ్ తోట శారద–లింగారెడ్డి, టీపీసీసీ నాయకుడు జువ్వాడి కృష్ణారావు, బీఆర్ఎస్ పట్టణ, మండల అధ్యక్షులు అనిల్, రాజేశ్, ఏఎంసీ మాజీ చైర్మన్ సత్యంరావు పాల్గొన్నారు.

వాడీవేడిగా మండల సర్వసభ్య సమావేశం



సమావేశంలో అధికారులు, ప్రజాప్రతినిధులు

మేడిపెల్లి: మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో శుక్రవారం ఎంపీపీ దొనకంటి ఉమాదేవి అధ్యక్షతన మండల ప్రజాపరిషత్ సర్వసభ్య సమావేశం వాడీవేడిగా జరిగింది. ఈ సందర్భంగా మిషన్ భగీరథ, విద్యుత్, ఉపాధిహామీ వంటి వాటిపై సమీక్ష నిర్వహించారు. మిషన్ భగీరథ నీరు మురికిగా రావడంపై సర్పంచ్‌లు అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అలాగే ఉపాధిహామీ శాఖలోని అధికారుల పనీతీరు సరిగా లేదని, వారిని ఇతర చోటికి బదిలీ చేయాలని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లారు. విద్యుత్ శాఖలో మంజూరైన నిధులను పక్కనబెట్టి ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. అనంతరం జాతీయ పంచాయతీరాజ్ శాఖ మండలంలోని పలు గ్రామపంచాయతీలకు పలు విభాగాల్లో అవార్డులు కేటాయించగా ఎంపీపీ ఉమాదేవి, జెడ్పీ వైస్‌చైర్మన్ హరిచరణ్‌రావు ప్రదానం చేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో వెంకటేశ్‌జాదవ్, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, అధికారులు పాల్గొన్నారు.

నిరుద్యోగుల మహాధర్నాకు తరలిరావాలి



మాట్లాడుతున్న జేఎన్ వెంకట్

కోరుట్ల: 'మా నౌకరీలు మాకు కావాలే' నినాదంతో హైదరాబాద్‌లో శనివారం బీజేపీ ఆధ్వర్యంలో నిర్వహించే నిరుద్యోగుల మహాధర్నాకు నిరుద్యోగులు, యువకులు పెద్ద ఎత్తున తరలిరావాలని బీజేపీ రాష్ట్ర నాయకుడు డాక్టర్ జేఎన్ వెంకట్ కోరారు. ఈ మేరకు శుక్రవారం కోరుట్లలో విలేకరులతో మాట్లాడారు. పార్లమెంట్ కోకన్వీనర్, గుంటుక సదాశివ్, మున్సిపల్ మాజీ చైర్మన్ శీలం వేణు పాల్గొన్నారు.

గ్రామ పంచాయతీల అభివృద్ధే లక్ష్యం



అవార్డు గెలుచుకున్న సర్పంచులు, కార్యదర్శులను సన్మానిస్తున్న ఎంపీపీ, జెడ్పీటీసీ

వెల్గటూర్: గ్రామ పంచాయతీల అభివృద్ధే లక్ష్యమని మండలంలోని సర్పంచులు అన్నారు. ఈ మేరకు మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన నేషనల్ పంచాయితీ అవార్డ్స్ కార్యక్రమంలో పచ్చదనం పరిశుభ్రత, ఆరోగ్యం, మంచినీటి సౌకర్యం, పంచాయతీ సుపరిపాలన లాంటి 9 అంశాల్లో ప్రతిభ కనబరిచిన మొదటి మూడు పంచాయతీలకు అవార్డులు అందించారు. మొత్తం 27 అవార్డులకు 23 పంచాయతీలు అవార్డులు గెలుచుకున్నట్లు ఎంపీడీవో ఆకుల సంజీవరావు పేర్కొన్నారు. ఎంపీపీ కూనమల్ల లక్ష్మి, జెడ్పీటీసీ బి.సుధారాణి, సింగిల్‌విండో చైర్మన్ గోలి రత్నాకర్, ఎంపీవో జి.శ్రీనివాస్ పాల్గొన్నారు.

ప్రజాసేవతోనే గుర్తింపు



సర్పంచులు, కార్యదర్శులకు సన్మానం

పెగడపల్లి: ప్రజాసేవతోనే మంచి గుర్తింపు లభిస్తుందని ఎంపీపీ శోభ, మండల ప్రత్యేక అధికారి కృష్ణమూర్తి, ఎంపీవో మహేందర్ అన్నారు. ఈ మేరకు మండల స్థాయి జాతీయ పంచాయతీ పురస్కారాలు–2023 కార్యక్రమంలో భాగంగా శుక్రవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో దీన్‌దయాల్ ఉపాధ్యాయ్ పంచాయతీ సతత్ వికాస్ పురస్కార్ బహుమతుల ప్రధానోత్సవం నిర్వహించారు. సర్పంచులు, ఎంపీటీసీలు, కార్యదర్శులు, ఆపరేటర్లు, సిబ్బందిని సన్మానించారు. ఎంపీవో మహేందర్, సీనియర్ అసిస్టెంట్ ఊకంటి శ్రీనివాస్‌రెడ్డి, సీనియర్ అసిస్టెంట్ మనోహర్ పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

✦నిరుద్యోగ మహాధర్నాకు తరలిరావాలి

మెట్‌పల్లి: ప్రశ్నపత్రాల లీకేజీని నిరసిస్తూ బీజేపీ ఆధ్వర్యంలో శనివారం హైదరాబాద్‌లో నిర్వహించనున్న నిరుద్యోగ మహాధర్నాకు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలిరావాలని ఆ పార్టీ పట్టణ ఇన్‌చార్జి శీలం వేణు కోరారు. ఈ మేరకు పట్టణంలో శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. పట్టణాధ్యక్షుడు బొడ్ల రమేశ్, నాయకులు ఉన్నారు.

✦కుర్చీలు అందజేత

పెగడపల్లి: మండలంలోని నంచర్ల గ్రామంలోని 2వ అంగన్‌వాడీ కేంద్రంలోని చిన్నారులకు ఉప సర్పంచ్ ఆదినవేని తిరుపతియాదవ్ 15 కుర్చీలను శుక్రవారం అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ గోలి మహేందర్‌రెడ్డి, అంగన్‌వాడీ టీచర్ ఉమ, చిన్నారుల తల్లులు పాల్గొన్నారు.

✦పారిశుధ్య కార్యక్రమాల పర్యవేక్షణ

మల్లాపూర్: మండలంలోని సిరిపూర్‌లో వార్డుసభ్యులు, అధికారులతో కలిసి పారిశుధ్య కార్యక్రమాలను సర్పంచ్ భూక్య గోవింద్‌నాయక్ పర్యవేక్షించారు. నిల్వనీటిని తొలగించడం, చేతులు కడుక్కోవడంపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. కార్యదర్శి రంజిత్, వార్డుసభ్యులు గంగలక్ష్మి, సంజీవ్‌గౌడ్, మహేశ్, నాగార్జునరెడ్డి, శృతి, కిషోర్, లావణ్య, రాజు పాల్గొన్నారు.

✦భూములు కబ్జా చేసిన వారిపై ఫిర్యాదు

సారంగాపూర్: బీర్‌పూర్ మండలం కోమన్‌పల్లి శివారు గ్రామంలో కబ్జా అయిన ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకోవాలని శుక్రవారం బీర్‌పూర్ ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్‌కు, తహసీల్దార్ శ్రీలతకు కోమన్‌పల్లి, బీర్‌పూర్ పోలీస్‌స్టేషన్‌లో సర్పంచ్ రమేశ్, గ్రామస్తులు ఫిర్యాదు చేశారు.

✦రంజాన్ మాసానికి ఏర్పాట్లు చేశాం

జగిత్యాలటౌన్: రంజాన్ మాసం సందర్భంగా ముస్లింలకు ఇబ్బందులు రాకుండా అన్ని ఏర్పాట్లు చేశామని బల్దియా ఇన్‌చార్జి చైర్‌పర్సన్ గోలి శ్రీనివాస్ తెలిపారు. పట్టణంలోని అన్ని మసీదులకు శుక్రవారం బిస్స్, బ్లీచింగ్ పౌడర్ పంపిణీ చేశారు. కమిషనర్ బి.నరేశ్, డీఈ రాజేశ్వర్ ఉన్నారు.

✦రాహుల్‌గాంధీపై అనర్హతవేటు అర్థరహితం

కొడిమ్యాల: రాహుల్‌గాంధీపై అనర్హత వేటు వేయడం అర్థరహితమని కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ గడ్డం జీవన్‌రెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన కొడిమ్యాలలో విలేకరులతో మాట్లాడారు.

✦కంటివెలుగు వైద్యశిబిరం ప్రారంభం

ఇబ్రహీంపట్నం: మండలంలోని కేశాపూర్ గ్రామంలో శుక్రవారం ఎంపీపీ జాజాల భీమేశ్వరి కంటివెలుగు వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఎంపీవో కృపాకర్, సర్పంచ్ దాసరి పోశెట్టి, నాయకులు జగన్‌రావు, సుమన్, నర్సగౌడ్ పాల్గొన్నారు.

✦నిరుద్యోగుల పరిస్థితి దయనీయం

సారంగాపూర్: రాష్ట్రంలో నిరుద్యోగుల పరిస్థితి దయనీయంగా మారిందని, గ్రూప్1 పరీక్ష రాసి నష్టపోయిన అభ్యర్థులకు ప్రభుత్వం రూ.లక్ష పరిహారం చెల్లించాలని దిశ కమిటీ సభ్యుడు, బీజేపీ మండల అధ్యక్షుడు వరుణ్‌కుమార్ కోరారు. కాగా శుక్రవారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడారు. బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యుడు గంగరాజం, యువమోర్చా మండల అధ్యక్షుడు వెంకటేశ్, దళితమోర్చా మండల అధ్యక్షుడు మల్లేశం, కిసాన్ మోర్చా నాయకులు పూర్ణచందర్‌రెడ్డి పాల్గొన్నారు.

అభివృద్ధి పనుల్లో నిర్లక్ష్యం వద్దు



మాట్లాడుతున్న ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు

మెట్‌పల్లి: పాఠశాలల్లో 'మన ఊరు–మన బడి' కింద చేపడుతున్న పనుల్లో నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవని ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు అన్నారు. ఈ మేరకు పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో శుక్రవారం పనులపై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మండలాల వారీగా పనుల పురోగతి గురించి అడిగి తెలుసుకున్నారు. పాఠశాలల్లో మౌలిక వసతుల కోసం ప్రభుత్వం రూ.25కోట్లు మంజూరు చేసిందని, పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. పనుల విషయంలో ఎక్కడైనా సమస్యలు తలెత్తితే తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. అధికారులు ఎప్పటికప్పుడు పనుల్లో జాప్యం జరగకుండా చూడాలన్నారు.

నీరా దుకాణం ప్రారంభం

కోరుట్ల: పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేసిన నీరా దుకాణాన్ని ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు శుక్రవారం ప్రారంభించారు. గీత కార్మికులకు మెరుగైన ఉపాధి కల్పించాలనే ఉద్దేశంతోనే నీరా విక్రయాలకు ప్రభుత్వం లైసెన్సులు జారీ చేస్తోందన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ దారిశెట్టి లావణ్య–రాజేశ్, రైతుబంధు జిల్లా అధ్యక్షుడు చీటి వెంకట్రావు, మున్సిపల్ వైస్‌చైర్మన్ గడ్డమీది పవన్, బీఆర్ఎస్ పట్టణ, మండల అధ్యక్షులు అన్నం అనిల్, దారిశెట్టి రాజేశ్ పాల్గొన్నారు.

గుండయ్యపల్లెలో నీటి సమస్య తీర్చండి



వినతిపత్రం అందిస్తున్న మహిళలు

ధర్మపురి: గుండయ్యపల్లెలో తాగునీటి సమస్య తీవ్రంగా ఉందని, మిషన్ భగీరథ నీరు తమ వార్డుకు రావడం లేదంటూ కాలనీవాసులు శుక్రవారం మున్సిపల్ కమిషనర్ రమేశ్‌కు విన్నవించారు. ధర్మపురిలోని 8వ వార్డులో ఉన్న గుండయ్యపల్లె వాసులకు 15 రోజుల నుంచి తాగునీరు రావడం లేదు. దీంతో గుండయ్యపల్లె వాసులకు తాగునీరందించాలని కోరుతూ శుక్రవారం మహిళలు మున్సిపల్ కార్యాలయానికి చేరుకుని తమ సమస్యను పరిష్కరించాలని కమిషనర్‌కు వినతిపత్రం అందించారు. మహిళలు లక్ష్మి, సావిత్రి, అశెట్టి మమత, రమ్య, పద్మ ఉన్నారు.

విద్యార్థులు సోషల్ మీడియాకు దూరంగా ఉండాలి



నృత్యం చేస్తున్న విద్యార్థులు

రాయికల్: విద్యార్థులు సోషల్ మీడియాకు దూరంగా ఉండాలని, చదువుపై దృష్టి సారించాలని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి, ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ సూచించారు. ఈ మేరకు శుక్రవారం పట్టణంలోని ప్రగతి ఉన్నత పాఠశాల వార్షికోత్సవ సమావేశానికి వీరు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అనంతరం విద్యార్థుల నృత్యాలు ఆకట్టుకున్నాయి. మున్సిపల్ చైర్మన్ మోర హన్మండ్లు, ఎంపీపీ లావుడ్య సంధ్యారాణి, జెడ్పీటీసీ జాదవ్ అశ్విని, జిల్లా గ్రంథాలయ చైర్మన్ చంద్రశేఖర్‌గౌడ్, వైస్ చైర్మన్ గండ్ర రమాదేవి, సింగిల్‌విండో చైర్మన్ ఏనుగు మల్లారెడ్డి, పాఠశాల కరస్పాండెంట్ బాలె జయశ్రీ శేఖర్ పాల్గొన్నారు.

వేలంలో మున్సిపల్‌కు రూ.40.45లక్షల ఆదాయం



వేలం నిర్వహిస్తున్న కమిషనర్ రమేశ్

ధర్మపురి: మున్సిపల్ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన వేలం రసవత్తరంగా జరిగింది. మున్సిపల్ చైర్‌పర్సన్ సంగి సత్తమ్మ ఆధ్వర్యంలో కమిషనర్ రమేశ్ వేలం నిర్వహించారు. ముందుగా వాహనాల వేలం 2023–24కు ఒక సంవత్సరం వాయిదా మీద వాహన పార్కింగ్, పశు వారసంత వేలం నిర్వహించారు. వాహన పార్కింగ్‌ను ధర్మపురికి చెందిన అశెట్టి శ్రీనివాస్ రూ.40.10లక్షలకు దక్కించుకున్నాడు. పశు వారసంత రూ.35వేలకు ధర్మపురికి చెందిన టి.రాజన్న దక్కించుకున్నాడు. ఈ వేలం ద్వారా మున్సిపల్‌కు రూ.40.45లక్షల ఆదాయం సమకూరినట్లు కమిషనర్ పేర్కొన్నారు. కాగా శనివారం వార సంత, రోజువారీ కూరగాయల సంతకు కేవలం ఒకటి చొప్పున దరఖాస్తులు రావడంతో మంగళవారానికి వాయిదా వేసినట్లు చెప్పారు. వైస్ చైర్మన్ రామన్న, పాటదారులు అయ్యోరి మల్లేశ్, బాకి అనిల్, తిర్మందాస్ శ్రీనివాస్, అప్పం మల్లేశ్, జెట్టి రాజన్న, బలిపెల్లి సంతోష్, హరీశ్ పాల్గొన్నారు.

ఆయుష్మాన్ భారత్‌ను సద్వినియోగం చేసుకోవాలి



దరఖాస్తుల స్వీకరణలో నాయకులు

రాయికల్: ప్రధాని నరేంద్రమోడీ నిరుపేదల వైద్యం కోసం ప్రవేశపెట్టిన ఆయుష్మాన్ భారత్ యోజనను సద్వినియోగం చేసుకోవాలని బీజేపీ పట్టణ అధ్యక్షుడు కల్లెడ ధర్మపురి కోరారు. ఈ మేరకు శుక్రవారం పట్టణంలో ముదుగంటి రవీందర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆయుష్మాన్ భారత్ ఉచిత దరఖాస్తుల కార్యక్రమం నిర్వహించారు. నాయకులు ఆశన్న, రాజేందర్‌రెడ్డి, శ్యామ్, రమణ, విశ్వం పాల్గొన్నారు.

దరఖాస్తు చేసుకోవాలి

కోరుట్ల: ఆయుష్మాన్ భారత్ పథకం కోసం ప్రజలు దరఖాస్తు చేసుకోవాలని బీజేపీ నాయకుడు సురభి నవీన్‌కుమార్ కోరారు. ఈ మేరకు శుక్రవారం పట్టణంలోని 31వ వార్డులో కౌన్సిలర్ పెండెం గణేశ్ ఆధ్వర్యంలో ఉచితంగా నిర్వహించే దరఖాస్తు శిబిరాన్ని ఆయన సందర్శించి ప్రజలతో మాట్లాడారు. నాయకులు మాసం ప్రసాద్, గుండేటి సాయి, అభిషేక్, విగ్నేష్, వంశీ, గుడ్ల శ్రీకాంత్, శంకర్, రాజశేఖర్, సాయిచందు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రాల్లో జాతీయ పోషణ పక్షోత్సవం



వెల్గటూర్: అవగాహన కల్పిస్తున్న అంగన్‌వాడీలు

వెల్గటూర్: మండల కేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలతో పాటు జగదేవుపేట ప్రాథమిక పాఠశాలలో జాతీయ పోషణ పక్షోత్సవ కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థులకు పోటీలు నిర్వహించారు.

రాయికల్: పట్టణంలోని ఒడ్డెరకాలనీ పాఠశాలలో శుక్రవారం పోషణ్ పక్వాడలో భాగంగా విద్యార్థులకు చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు.

ధర్మపురి: పోషణ పక్వాడా కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మండలంలోని దొంతాపూర్ పీఎస్ పాఠశాలలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో విద్యార్థులకు వ్యాస రచన, చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. మండలంలోని జైనా గ్రామంలో పోషణ పక్వాడ కార్యక్రమం నిర్వహించారు.

మల్లాపూర్: మండలంలోని సంగెం–శ్రీరాంపూర్ అంగన్‌వాడీ కేంద్రాల్లో పోషణ పక్వాడ పక్షోత్సవాలను శుక్రవారం నిర్వహించారు. న్నారు.

క్షయవ్యాధి నివారణ దినోత్సవం


పెగడపల్లి: ప్రపంచ క్షయవ్యాధి నివారణ దినోత్సవాన్ని పెగడపల్లి మండలంలో వైద్య సిబ్బంది శుక్రవారం ఘనంగా నిర్వహించారు. క్షయ వ్యాధిపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచిస్తూ ర్యాలీ చేపట్టారు.

వెల్గటూర్: మండల కేంద్రంలో జెడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులతో క్షయవ్యాధి నివారణ ర్యాలీ నిర్వహించారు. విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు.

మేడిపెల్లి: మండల కేంద్రంలో శుక్రవారం ప్రపంచ క్షయ నివారణ దినోత్సవం సందర్భంగా అవగాహన ర్యాలీ నిర్వహించారు. డాక్టర్ ప్రవీణ్ చంద్ర, దీక్షిత రాణి, స్వరూప రాణి, సుజాత, సుశీల, విద్యార్థులు పాల్గొన్నారు.

ఇబ్రహీంపట్నం: మండలంలోని డబ్బా గ్రామంలో శుక్రవారం క్షయవ్యాధిపై వైద్యాధికారులు గ్రామస్తులకు అవగాహన కల్పించారు.

అఖండ సాయినామ సప్తాహం



సాయినామ సప్తాహంలో భక్తులు

జగిత్యాలటౌన్: శ్రీరామ నవమి పండుగను పురస్కరించుకుని జిల్లా కేంద్రంలోని సాయిబాబా మందిరంలో శుక్రవారం అఖండ సాయినామ సప్తాహం నిర్వహించారు. సాయినామ సప్తాహం కార్యక్రమం 31 వరకు ఉంటుందని ఆలయ నిర్వాహకులు తెలిపారు. వేదపండితులు తిగుళ్ల విషుశర్మ పర్యవేక్షణలో నిర్వహించిన అఖండ సాయినామ సప్తాహంలో ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

కరాటే పోటీల్లో ప్రతిభ కనబర్చాలి

మల్లాపూర్: మండలంలోని మొగిలిపేట జెడ్పీ హైస్కూల్‌లో నిర్వహించిన సమావేశంలో డివిజన్‌స్థాయి కరాటే పోటీల్లో మెడల్స్ సాధించిన విద్యార్థులకు ఎస్సై నవీన్‌కుమార్ బహుమతి ప్రదానం చేశారు.